# ఆక్రోశం - by సునీల్ దొడ్డపనేని



వీరుడిని నేనౌతా, ధీరుడిని నేనౌతా
పడమట దిక్కున అస్తమించని సూర్యుడి నేనౌతా
శూరుడిని నేనౌతా, కాలుడిని నేనౌతా
దళారులని బుగ్గి చేసే భైరవుడిని నేనౌతా||

వంద మందిలో ఒక్కడిగా, వంద మందికి ఒక్కడిగా
మంది మందలా మాడిపోకుండా వంద మంది నేనొక్కడినవుతా||

రాజకియాలు నేతలను తయారు చేస్తుంటే
ప్రజాస్వామ్యం ప్రజలను పీడుంచుకు తింటుంటే
దౌర్జన్యం కొండలా పేరుకుపోతుంటే
బండలను పిండి చేస్తు ముందుకు నే పోతా

వంద మందిలో ఒక్కడిగా, వంద మందికి ఒక్కడిగా
మంది మందలా మాడిపోకుండా వంద మంది నేనొక్కడినవుతా||

క్రొవ్వొత్తిలా కరిగి వెలుగు పంచే తత్వం కాదు నాది
దోపిడీ వ్యవస్థని కాల్చి చలి కాసుకొనే మూర్ఖత్వం నాది
వేయినొక్క గొంతులు కేధారగౌళం ఆలపిస్తుంటే
కాలుతున్న శవాన్నైన నిద్ర లేపుతా
పదపద మంటూ వెనకుండి ముందుకు నడిపిస్తా

వంద మందిలో ఒక్కడిగా, వంద మందికి ఒక్కడిగా
మంది మందలా మాడిపోకుండా వంద మంది నేనొక్కడినవుతా||

రాతి గుండెలు పెటెల్లున పగిలిపోని
కంచుకోటలు ఆనవాలు లేక కరిగిపోని
మనిషి మనుగడపై ఆటలు నేను సాగనివ్వను
మనిషి మనిషిని మనిషిగా బ్రతకనిచ్చేదాక ఏ ఒక్కడిని వదలను

వంద మందిలో ఒక్కడిగా, వంద మందికి ఒక్కడిగా
మంది మందలా మాడిపోకుండా వంద మంది నేనొక్కడినవుతా||

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత సునీల్ దొడ్డపనేని కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి